# మెగా జనసురక్ష అక్షరాస్యత కేవైసీ

# అవగాహన సదస్సు..!



## కొత్తూరు యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమం

**ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.బి.ఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్, ఆర్.బి.ఐ జనరల్ మేనేజర్ జ్ఞాన సుప్రభాత్ మరియు ఆర్.బి.ఐ ఏజీఎం రెహమాన్**

నందిగామ 14 ఆగస్టు ప్రజా ప్రతినిధి

నందిగామ మండల పరిధిలోని మేకగూడ గ్రామపంచాయతీ లో కొత్తూరు యూనియన్ బ్యాంక్ వారు కేవైసీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రాజా మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాజా మురిరాజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఆర్.బి.ఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్, ఆర్.బి.ఐ జనరల్ మేనేజర్ జ్ఞాన సుప్రభాత్ మరియు ఆర్.బి.ఐ ఏజీఎం రెహమాన్ పాల్గొని అవగాహన సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులకు పొదుపు బడ్జెట్ మరియు ఆర్థిక ప్రాథమిక బ్యాంకు ఖాతాల రకాలు, కేవైసీ అప్డేట్ మరియు సైబర్ నేరాలకు సంబంధించి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు శ్యాం ప్రసాద్ తలస్మమ్ మరియు నవనీత ద్వారా డిజిటల్ అవేర్నెస్ మరియు సైబర్ సెక్యూరిటీ ప్రోగ్రాం ఆన్లైన్ భద్రత మరియు మోసాల నివారణ పై అవగాహన కల్పించడం జరిగింది. ప్రజలకు సైబర్ బెదిరింపులను హైలెట్ చేయడం బలమైన పాస్వర్డ్ ప్రాముఖ్యత సురక్షిత లావాదేవీలు మరియు సాధారణ నవీకరణల యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండటం పై అవసరమైన ప్రాముఖ్యత పొదుపు మరియు సామాజిక భద్రత పథకాల పట్ల అవగాహన కల్పించడం జరిగింది.

అదేవిధంగా బీసీ పాయింట్ ఆపరేటర్ల ద్వారా ఈ శిబిరంలోనే యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు రీ-కేవైసీ ఆధార్ లింక్, అకౌంట్ అప్డేట్, కొత్త అకౌంట్ ఓపెనింగ్ మరియు సామాజిక భద్రత పథకాలపై ఖాతాదారులకు ఇన్సూరెన్స్ వివరాలు ఈ కార్యక్రమంలో తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏజీఎం రెహమాన్, యూనియన్ బ్యాంక్ ఏజీఎం రాజేష్ సిన్హా, యూనియన్ బ్యాంక్ డీజీఎం సిఎస్ జయని, సెర్ప్ నందిగామ ఏపీఎం భగవంతు, మరియు సెర్ప్ సిసి నందిగామ అనురాధ, మరియు గ్రామ ప్రజలు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.